www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి
TELANGANA RISING CURE - PURE - RARE



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:27 SATURDAY ,JUNE 6,2026 PAGES:8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 27 శనివారం 6 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-

# ఏపీతో చర్చలు జరుగుతున్నాయి..

## ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం: రేవంత్ రెడ్డి



-ఏపీతో సమస్యల పరిష్కారికే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడి
-బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యానికి గుర్రైందని విమర్శ

హంసకలం వార్త : పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతు న్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గుర్రైందని సీఎం మండిపడ్డారు. 2లో..

# తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాల కొత్త దారులు చూపుతున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు



కార్మిక,ఉపాధి,గనులశాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి

హంసకలం వార్త : తెలంగాణ యువతను ప్రపంచ ఉద్యోగ విపణికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాత ఐటీఐలకు సరికొత్త రూపు కల్పించి వాటిని అత్యాధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసిందని రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు.ఈ కేంద్రాలు కేవలం శిక్షణా సంస్థలు మాత్రమే కాకుండా, రాష్ట్ర యువతకు ఉపాధి,నైపుణ్యాభివృద్ధి, 2లో..

# మా మద్దతు లేకుంటే తెలంగాణ వచ్చేదా?



-రాబోయేరోజుల్లోతెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా!
-సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు
-బీజేపీ బేషరతుగా మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదు
-రిటైర్డ్ ఉద్యోగులబకాయిలు చెల్లించకపోడం వల్ల తీవ్ర ఇబ్బందులు

హంసకలం వార్త : రాష్ట్ర సాధ బీజేపీ కీలక పాత్ర పోషించిందని, బీజేపీ బేషరతుగా మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ అంశాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు 2లో..

# హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు

కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీ చామల




హంసకలం వార్త : జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి ఐఏఎస్ నేతృత్వంలో హైదరాబా ద్ హైటెక్స్ (HITEX) హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీ య స్థాయి థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శనమరియు విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాలు,సినిమా టో గ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమ టిరెడ్డి వెంకట రెడ్డి, రాష్ట్ర వ్యవసా య, మార్కెటింగ్, సహకార చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వల న చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులుకుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భు వనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జ యంతి ఐఏఎస్ పద్మశ్రీ అవార్డు గ్ర హీతలుగజం గోవర్ధన్,గజం అంజ య్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.ఎంపీ చామల మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోని చేనేత కుటుంబాల అభివృద్ధి కి తాము 2లో..

# జల హక్కులు కాపాడటం లో ప్రభుత్వం విఫలం సీఎంకు హరీశ్ రావు బహిరంగ లేఖ

కాంగ్రెస్ ప్రభుత్వనిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం
రైతు డిస్కం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్
ఎత్తిపోతలనిర్వహణలో బీఆర్ఎస్ హెచ్చరికలను పట్టించుకోలేదని ఆగ్రహం



హంసకలం వార్త : కాంగ్రెస్ ప్రభుత్వనిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం వాటిల్లిందని బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను రాశారు. ఎత్తిపోతలనిర్వహణ లో బీఆర్ఎస్ హెచ్చరికలను పట్టించుకోలేదని ఆగ్రహం ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో గతంలో బీఆర్ఎస్ చేసిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే పంపులు దెబ్బతిన్నాయని కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టం గా కనిపిస్తోందని ఆరోపించారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందంటూ దుయ్యబట్టారు.కృష్ణా జలాల నీటి వినియోగంలో తెలంగాణ వాటా గతంలో ఎన్నడు లేని విధంగా కనిష్ట స్థాయికి పడిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. ఏపీ 74% వినియోగిస్తే 2లో..

# 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు..

-పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
-రూ.30 వేల కోట్ల విలువైన ఈ భూమికి హైడ్రా రక్షణ
-చారిత్రక రాతి నిర్మాణాలను కాపాడేందుకు చర్యలు
-ఎన్జీవో ఫిర్యాదు, కోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
-కబ్జాల నివారణకు హైడ్రా ప్రత్యేక డ్రైవ్




హంసకలం వార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ 2లో..

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నీటిపారుదల పథకం పనులను త్వరితగత పూర్తి చేయాలి

హంసకలం వార్త : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల నీటిపారుదల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన అనంతరం ఉదండాపూర్ రిజర్వాయర్ను పరిశీలిం చారు. అనంతరం ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీ మ్యాపుస్ను ముఖ్యమ ంత్రి పరిశీలించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రధాన ట్రంక్‌లో ఉదండపూర్ జలాశయం 5వది మరియు దీని పనులు ప్యాకేజీ 16, ప్యాకేజీ 17 మరియు ప్యాకేజీ 18 అనే



3 ప్యాకేజీలలో చేపట్టబడ్డాయి. రూ.7802.91 కోట్ల పనులకు గాను సుమారు రూ. 5126.59 కోట్ల (65.70%) పనులు పూర్తయ్యాయి. ఉదండపూర్ జలాశయం పూర్తి చేయడానికి అవసరమైన మిగిలిన పని (భౌతిక) రూ.2675.91 కోట్లు మరియు ఇది జూలై 2027 నాటికి పూర్తవుతుంది. దక్షిణ ప్రధాన కాలువతో సహా ఈ జలాశయం కింద 2లో..

# మా మద్దతు లేకుంటే తెలంగాణ వచ్చేదా?

రాష్ట్ర సాధ బీజేపీ కీలక పాత్ర పోషించిందని, బీజేపీ బేషరతుగా మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ అంశాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాయని విమర్శించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బీజేపీ పూర్తి మద్దతు ఇచ్చిందని, పెప్పర్ స్ప్రే ఘటనలు జరిగినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆగలేదని గుర్తుచేశారు. రాష్ట్రం కోసం 1,200 మందికిపైగా అమరులయ్యారని, కానీ ఇప్పటికీ ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని, జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రిటైర్డ్‌ఉద్యోగులబకాయిలు చెల్లించకపోడం వల్ల తీవ్ర ఇబ్బందులు విశ్వవిద్యాలయాలు పార్ట్‌టైమ్ సిబ్బందితో నడుస్తున్నాయని, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నీటి పంపకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపించిన రామచంద్రరావు, కృష్ణా జలాల అంశంలో రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు. కేంద్రం తెలంగాణకు భారీగా నిధులు కేటాయించినప్పటికీ, ప్రజలకు కేంద్ర పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ వేగంగా బలపడుతోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నీటి పంపకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపించిన రామచంద్రరావు, కృష్ణా జలాల అంశంలో రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు. కేంద్రం తెలంగాణకు భారీగా నిధులు కేటాయించినప్పటికీ, ప్రజలకు కేంద్ర పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయి లో అందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ వేగంగా బలపడుతోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు.

## హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించి న మంత్రులు

ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులుకుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భు వనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జ యంతి ఐఏఎస్ పద్మశ్రీ అవార్డు గ్ర హీతలుగజం గోవర్ధన్,గజం అంజ య్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోని చేనేత కుటుంబాల అభివృద్ధి కి తాము నిరంతరం కృషి చేస్తామ ని, హైదరాబాద్ నగర ప్రజలు, చే నేత ప్రియులు జూన్ 5 నుండి జూ న్ 7 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈఎగ్జిబిషన్‌ను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్న లకు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చై ర్మన్ వెంకరమణ,పోచంపల్లి ము న్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం ప్రజాప్రతినిధులు,చేనేత జౌళి శాఖ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు చేనేత సహకార సంఘాల ప్రతిని ధులు,నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ వైఫల్యాలను కేంద్రం పై నెట్టడం సరికాదు: రేవంత్ రెడ్డిపై ధర్మపురి అర్వింద్ ఫైర్



హంసకలం వార్త

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి అంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామన్న సీఎం వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అర్వింద్ మండిపడ్డారు. వరి కోతలు ప్రారంభం కాకముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సింది పోయి, తన వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. "దొంగ ఇసుక, మొరం రవాణాకు లారీలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉంటాయి కానీ.. రైతుల ధాన్యం తరలించడానికి మాత్రం లారీలు దొరకవా?" అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయి పడిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం ఉన్న నగర సమస్యలను గాలికొదిలేసి, కొత్త నగరాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ భృతి, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఎండగట్టారు. సీఎం ఇప్పటివరకు తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రం ముందు బలమైన వాదన వినిపించలేదని, కేవలం విమర్శలకే పరిమితమయ్యారని ధ్వజమెత్తారు.

# ఏపీతో చర్చలు జరుగుతున్నాయి.. ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం

అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

## తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాల కొత్త దారులు చూపుతున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

తెలంగాణ యువతను ప్రపంచ ఉద్యోగ విపణికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాత ఐటీఐలకు సరికొత్త రూపు కల్పించి వాటిని అత్యాధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసిందని రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈ కేంద్రాలు కేవలం శిక్షణా సంస్థలు మాత్రమే కాకుండా, రాష్ట్ర యువతకు ఉపాధి,నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ అవకాశాల వేదికలుగా మారుతున్నాయని ఆయన అన్నారు. మల్లేపల్లిలోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను మీడియా ప్రతినిధులతో కలిసి సందర్శించిన అనంతరం మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు,ట్రైనర్లు అక్కడ అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలు, నేర్చుకుంటున్న సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి రంగాన్ని బలోపేతం చేసేందుకు సుమారు 40,000 కోట్ల రూపాయల పెట్టుబడులను సమీకరించిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ఇప్పటికే సత్ఫలితాలు ఇస్తోందని,యువతకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు యువతకు ఒక సువర్ణావకాశమని పేర్కొన్న మంత్రి, విద్యార్థులు ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతోనే జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. "రాష్ట్ర యువత భవిష్యత్ ఉపాధి అవకాశాలకు ఈ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు పునాది వేస్తున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేస్తున్నాయి"అని మంత్రి పేర్కొన్నారు.

# 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దా లుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శు క్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్‌ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నీటిపారుదల పథకం పనులను త్వరితగత పూర్తి చేయాలి

రూ.7802.91 కోట్ల పనులకు గాను సుమారు రూ. 5126.59 కోట్ల (65.70%) పనులు పూర్తయ్యాయి. ఉదండపూర్ జలాశయం పూర్తి చేయడానికి అవసరమైన మిగిలిన పని (భౌతిక) రూ.2675.91 కోట్లు మరియు ఇది జూలై 2027 నాటికి పూర్తవుతుంది. దక్షిణ ప్రధాన కాలువతో సహా ఈ జలాశయం కింద ఆయకట్టు 9,36,685 ఎకరాలు.

ప్యాకేజీ 16: ఏజెన్సీ: మెస్సర్స్ ఎన్ఈసి- ఆర్వీఆర్ (జెవి), హైదరాబాద్ (జెవి)

మొత్తం ప్యాకేజీ మొత్తం రూ. 4315.32 కోట్లు.

చేసిన పని రూ. 3053. 29 కోట్లు (70.50%).

మిగిలిన పని (భౌతిక) రూ. 1262.03 కోట్లు (29.50%).

అవసరమైన మరియు సేకరించిన భూమి: 354 ఎకరాలు-26 గిట్స్ ఌ 346 ఎకరాలు-20 గిట్స్.

పెండింగ్ బిల్లులు: పీఏఓ వద్ద 246.94 కోట్లు.

ప్యాకేజీ 17: ఏజెన్సీ: మెస్సర్స్ హెచ్ఈఎస్ - హర్ష (జేవీ), హైదరాబాద్.

మొత్తం ప్యాకేజీ మొత్తం రూ.736.08 కోట్లు.

చేసిన పని రూ.501.74 కోట్లు (68.16%).

మిగిలిన పని (భౌతిక) రూ. 234.34 కోట్లు (31.84%).

అవసరమైన మరియు సేకరించిన భూమి: ఎసి 1678-03 జిటిఎస్ ఌ ఎసి 1667-19 జిటిఎస్.

పెండింగ్ బిల్లులు: పీఏఓ వద్ద రూ. 27.52 కోట్లు.

ప్యాకేజీ 18: ఏజెన్సీ: మెస్సర్స్ మెయిల్-హెస్ (జెవి), హైదరాబాద్.

మొత్తం ప్యాకేజీ మొత్తం రూ. 2751.51 కోట్లు.

చేసిన పని రూ. 1571.96 కోట్లు (57.13%).

మిగిలిన పని (భౌతిక) రూ. 1179.55 కోట్లు (42.86%).

అవసరమైన మరియు సేకరించిన భూమి: 3183 ఎకరాలు-26.5 గిగాహెర్ట్జ్.

పెండింగ్ బిల్లులు: పీఏఓ వద్ద రూ. 138.52 కోట్లు.

**అడ్డంకులు:**

రూ. 907.29 కోట్ల విలువైన ప్యాకేజీ 17 యొక్క సవరించిన అంచనాను 31.07.2023న ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది మరియు ఆమోదం కోసం ఎదురుచూస్తున్నారు. పునరావాస ప్రయోజనాల చెల్లింపులను త్వరగా చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల రూ. 500 కోట్ల మొత్తానికి అనుమతి ఇచ్చింది. నిధులను విడుదల చేయనున్నారు. పెండింగ్ బిల్లులు: పీఏఓ వద్ద మొత్తం 412.98 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయనీ తెలిపారు ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి .మధుసూదన్ రెడ్డి, శంకర్, సంపత్, కాసిరెడ్డి నారాయణ రెడ్డి,మేగారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సి.ఈ.ఎ.ఎస్.న్.రెడ్డి, సి.ఈ.విజయ్ భాస్కర్ రెడ్డి సీఈ రహీముద్దీన్, ఎస్ ఈ ఉదయ శంకర్ ఈ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

# జల హక్కులు కాపాడటం లో ప్రభుత్వం విఫలం సీఎంకు హరీశ్ రావు బహిరంగ లేఖ



ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో గతంలో బీఆర్ఎస్ చేసిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే పంపులు దెబ్బతిన్నాయని కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టం గా కనిపిస్తోందని ఆరోపించారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందంటూ దుయ్యబట్టారు. కృష్ణా జలాల నీటి వినియోగంలో తెలంగాణ వాటా గతంలో ఎన్నడు లేని విధంగా కనిష్ట స్థాయికి పడిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. ఏపీ 74% వినియోగిస్తే తెలంగాణ 25% పరిమితం అయ్యిందని మండిపడ్డారు రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడేసిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలతో సాగునీటి రంగానికి ముప్పు వాటిల్లుతోందని ఆరోపించారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భారీ మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేయడం వల్లే కాళేశ్వరం గాయత్రి పంపింగ్ స్టేషన్ తో పాటు దేవాదుల తదితర లిఫ్ట్ ఇరిగేషన్ పంపులు, మోటార్లు తెబ్బతిన్నాయని హరీశ్ రావు అన్నారు. ఇలా చేయవద్దని గతంలోనే చెప్పినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అసహనం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, దేవాదుల, పాలమూరు ఇతర ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం తెలంగాణకు రావాల్సిన కృష్ణా, గోదావరి జలాలను పూర్తిగా వినియోగించు కోవడమేనని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే విద్యుత్ లభ్యత ఆధారంగా పంపింగ్‌ను పరిమితం చేయడం రాష్ట్ర జలహక్కులకు విరుద్ధమని మండిపడ్డారు. నీటి వినియోగం తగ్గితే వ్యవసాయం, తాగునీరు, భూగర్భ జలాలు, చేపల పెంపకం, పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి, గ్రామీణ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణా జలాల్లో ఏపీ 66 శాతం, తెలంగాణ 34 వాటాలు కలిగి ఉన్నాయని హరీశ్ రావు అన్నారు. అయితే 2024-25లో ఆంధ్రప్రదేశ్ 72.73% నీటిని వినియోగించగా. తెలంగాణ కేవలం 27.27% మాత్రమే వినియోగించిందని ఆరోపించారు. నీటి లభ్యత అధికంగా ఉన్నప్పటికీ తెలంగాణ తన వాటా నీటిని కూడా పూర్తిగా వినియోగించుకోలేకపోయిందని మండిపడ్డారు. మరోవైపు బీఆర్ఎస్ తరపున బహిరంగ లేఖలో కొన్ని డిమాండ్లను హరీశ్ రావు ఉంచారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పంపింగ్ సీజన్‌లో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని పట్టుబట్టారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా, గోదావరి జలాల పూర్తి వినియోగం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి సూచించారు. రైతు డిస్కం ప్రతిపాదనను ఉపసంహరించుకొని కాళేశ్వరం, దేవాదుల తదితర ప్రాజెక్టుల నిర్వహణపై ఫోకస్ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.


# సంపాదకీయం

## ముసురుకుంటున్న ఆర్థిక సంక్షోభం

భారత ప్రధాని నరేంద్ర మోదీ బంగారం తక్కువ కొనమనీ, పెట్రోలూ, వంట నూనెల వాడకం తగ్గించమనీ చెబుతూ పరోక్షంగానే భారతదేశం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని ప్రస్తావించారు. దరిమిలా డాలరుకు రూపాయి విలువ రూ.96కు చేరడం; పెట్రోల్‌పై అదనంగా రూ.6.50, వంట గ్యాస్ సిలిండర్ రూ.60, కమర్షియల్ సిలిండర్ రూ.993 పెరగడం, మరోవైపు స్టాక్ మార్కెట్ 5శాతం పడిపోవడం... వంటివి జరిగాయి. ఇరాన్‌పై యుద్ధం తరవాత మొదలైన ప్రపంచ సంక్షోభం ఇంటి గడప దాకా వచ్చిందన్న విషయం ప్రజలకు కూడా మెల్లగా అర్థం అవుతోంది. రూపాయి విలువ అంతర్జాతీయంగా ఎంత ఉండాలి అన్న విషయంలో ఒక స్థిరమైన సిద్ధాంతమేమీ లేదు. మార్కెట్ నిర్ణయించిన ధర కరెక్ట్ అంటారు కొందరు. మార్కెట్ ధర అన్నది దీర్ఘకాలిక ఆర్థిక అవసరాలను దెబ్బతీస్తుంది అనేవాళ్ళూ ఉన్నారు. మార్కెట్‌లో ఆ ధరను కూడా ఎలా నిర్ణయిస్తారో చూస్తే ఆశ్చర్యమేస్తుంది. భారతదేశానికి విదేశీ మారకం మన ఎగుమతుల వల్లనూ, ప్రవాస భారతీయులు ఇంటికి పంపించిన డాలర్ల వల్లనూ, విదేశీ మదుపర్లు తెచ్చిన పెట్టుబడుల వల్లనూ, మన కంపెనీలు విదేశీ సంస్థల నుంచి అప్పుగా తెచ్చిన డాలర్ల వల్లనూ వస్తుంది. మరోవైపు, మనం కట్టాల్సిన దిగుమతుల బిల్లులు, విదేశీ పెట్టుబడిదారులు తిరిగి తీసుకువెళ్లే లాభాలు, ఇతర చెల్లింపుల కోసం డాలర్లకు డిమాండ్ ఏర్పడుతుంది. ఈ డిమాండ్, సరఫరా మధ్య సమతుల్యత ఆధారంగానే ఆ రోజు రూపాయి ధర నిర్ధారణ అవుతుంది. ఈ ధరను ఆర్బీఐ ప్రభావితం చేయగలదు. ఉదాహరణకు, ఈనాటికి ఆర్బీఐ వద్ద 700 బిలియన్ డాలర్ల నిల్వలు ఉన్నాయని సమాచారం. అందులో 250 డాలర్లు ఐఎమ్ఎఫ్ తాలూకు డిపాజిట్స్, వగైరాలు తీసేస్తే 400 బిలియన్ డాలర్లలో కొంతవరకు రూపాయిని స్థిరీకరించడానికి వాడుకోవచ్చు. నెలకు ఒక 30 బిలియన్ డాలర్ల చొప్పున రెండు మూడు నెలలు అమ్మి, రూపాయిని కాపాడే ఆస్కారం ఉందన్నది కొంతమంది నిపుణుల వాదన. కానీ ఇది స్వల్పకాలిక పరిష్కారమే. మరోపక్క ఆర్థికవేత్తలైన గీతా గోపీనాథ్, పానాగరియా, అరవింద్ సుబ్రమణియం, డి.సుబ్బారావు లాంటి వారు రూపాయి విలువను అంత కిందికి పడనివ్వబోమని చెబుతున్నారు. రేపు డాలరు-- రూపాయి విలువ వందో, నూట ఇరవయ్యో అయితే పారిశ్రామిక రంగం కుదేలవుతుందన్న విషయం గురించి, ప్రజల మీద పడే భారం గురించి వీరు గమనిస్తున్నారో లేదో తెలీదు. రూపాయి మారకం విలువను ఇప్పుడు రక్షించలేం. రూపాయి స్థిరంగా ఉండే పరిస్థితులు క్షీణించాయి. ఇది కేవలం ఇరాన్ యుద్ధం వల్ల వచ్చింది కాదు, గత పన్నెండేళ్లుగా ప్రభుత్వం ఆర్థిక రంగంలోని బలహీనతలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన ఫలితం! ఎందుకంటే ఆసియా ఖండంలోనే ప్రస్తుతం మన దేశం అత్యంత బలహీనమైన పరిస్థితిలో ఉంది. ఎలాగంటే-- మొదటిది, ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉన్నాయి. దిగుమతుల్లో ముఖ్యమైనవి ఎలక్ట్రానిక్స్, బంగారం, ఆయిల్ దిగుమతులు. ఎలక్ట్రానిక్స్‌ను అంత పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవడానికి కారణం అతి సులభమైన సెమీకండక్టర్లను కూడా మనం తయారు చేసుకోకపోవడం. కార్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, బైకులు, టీవీలు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, డిఫెన్స్ ఉత్పత్తులు ఏమి తయారు చేసినా అందులో ఎలక్ట్రానిక్ విడి భాగాలు చైనా నుంచి దిగుమతి కావాల్సిందే. దీన్ని నివారించాలంటే ప్రభుత్వం ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనుక్కుని ఇక్కడ ఆ పరిశ్రమలు పెట్టించి చేయిపట్టుకుని నడిపించాలి. అది చేయడానికి దానికి మన నాయకులకు తీరిక లేదు. పొద్దున లేస్తే... ఏ రాష్ట్రంలో ఎన్నికలు, ఎలా గెలవాలి అనే ఆలోచిస్తోంది ప్రభుత్వం. విదేశీ పెట్టుబడి ఏమైనా ఎగుమతులను పెంచుతుందా అంటే, వాళ్లు మన దేశంలో ఉన్న గిరాకీ వాడుకుందామని చూసేవాళ్లే. ఇక బంగారం కొనుగోలు తగ్గించుకోవడం విషయానికి వస్తే-- అక్షయ తృతీయ అని ఊదరగొట్టి ప్రతి పండగకూ బంగారం కొనుక్కోమని 30ఏళ్లుగా చెప్పి, ఇప్పుడు కొనుక్కోవద్దని చెబితే ఎవడు వింటాడు? ఇదిగాక, ద్రవ్యోల్బణం నుంచి ఆస్తి విలువను కాపాడుకోడానికి బంగారం ఒక పెద్ద మార్గం అయిపోయి కూర్చుంది. ప్రధానమంత్రే కాదు కదా, ఎవరు చెప్పినా ప్రజలు వినరు. బంగారం ఖరీదు పెరిగితేనే దాని కొనుగోలు తగ్గుతుంది. అప్పుడు బంగారం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోతే వారికి వచ్చే కోపం మీద ప్రభుత్వాలకు భయం ఉంది. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్, సేంద్రియ ఎరువుల వాడకం తగ్గించుకోవాలంటే-- ఎవరు తగ్గించుకోవాలి? రేపు ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతే ఆ ధరల మంట మొదలవుతుంది. వీటన్నిటికీ మందు రూపాయి మార్కెట్ విలువ పడిపోనివ్వడమే అంటున్నారు కొందరు. దాని ప్రభావం వల్ల దిగుమతులు మరింత ప్రియమై ఉత్పత్తి/ వాడకం తగ్గి రూపాయి పడిపోవటం ఆగుతుంది అని ఒక చిన్న ఆశ. ఫలితంగా ఎకానమీ మందగించి గ్రోత్ రేట్ ఏ ఐదు శాతానికో పడిపోయినా తప్పదు. సామాన్యుల మీద పేదరికం, నిరుద్యోగ ప్రభావం ఎక్కువగా పడుతుంది. అంటే వికసిత భారత్ కూడా ఇప్పుడప్పుడే జరగదు. నిజానికి భారత ఆర్థిక రంగంలో ఈ డోలాయమాన స్థితి ఈ ప్రభుత్వం రాక ముందు నుంచీ ఉంది. ద్రవ్య సంక్షోభం, బ్యాంకుల మొండి బకాయిలు, డీమానిటైజేషన్, కోవిడ్ లాంటి సంక్షోభాలన్నీ గత పదిహేనేళ్లుగా వస్తున్నాయి. మొదటి నుంచీ ఐటీ రంగం, పెట్రోకెమికల్స్, ఇంజనీరింగ్ వంటి కొద్ది రంగాల్లో పెరిగిన ఎగుమతుల ఆధారంగా, కరెంట్ అకౌంట్ డెఫిసిట్‌ను 2శాతం లోపే ఉంచుతూ, మిగిలిన అవసరాలకు అప్పులు తెచ్చుకుని దిగుమతులు చేసుకుందామనే వ్యూహంలోనే ఎంతో రిస్కు ఉంది. నిజానికి ఆర్థిక వ్యవస్థ పక్కాగా ఉందనీ, ధరలు అదుపులో ఉన్నాయనీ, ద్రవ్య లోటు కూడా అదుపులో ఉందనీ, కొంతమంది ఆర్థికవేత్తలు చెబుతున్నారు. కానీ ఈ సూచికలు ఒక మంచి పెరుగుదలను సూచించడానికి సరిపోవు. దేశంలో మధ్యతరగతి సేవింగ్స్ 37 నుంచి 27శాతం దిగువకు పడిపోతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా వినియోగ వస్తువుల మీద ఖర్చు 5శాతం మేరకు పడిపోయింది. అసంఘటిత రంగం కుదేలైపోయి ఉంది. దేశంలో 80శాతం ప్రజల దగ్గర రోజుకు 3డాలర్ల ఆదాయం లేదు. అందువల్ల మన దేశం ఒక పెద్ద మార్కెట్ ఏమీ కాదు పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడిని ఆకర్షించడానికి. మన దేశంలో మానవ వనరుల నాణ్యత సంక్షోభంలో ఉంది. విద్య, వైద్యం, పరిశోధన, రవాణా, సాంకేతిక నైపుణ్యం, ఉత్పాదకత, ఉత్పత్తుల నాణ్యత, ఉపాధి అవకాశాలు దారుణంగా ఉన్నాయి. ఇవన్నీ రాష్ట్రాల పరిధిలోకి వస్తాయి. కానీ రాష్ట్రాల దగ్గర ఆదాయం లేదు. కేంద్రం ఇవ్వదు. దేశానికి ఎక్కువ ఆదాయం అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలతో బీజేపీ ప్రభుత్వ సహకారం రోజురోజుకూ దిగజారుతోంది. అన్నీ గుజరాత్ రాష్ట్రానికి పంచి ఇస్తోందన్నది సర్వత్రా వినిపిస్తున్న అభిప్రాయం. 'మాక్సిమమ్ గవర్నెన్స్ మినిమం స్టేట్'

# స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా... ఏపీఈఎంసీఎల్ సుస్థిర అడుగులు


అభివృద్ధి అంటే కేవలం రహదారులు, పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదు... పర్యావరణాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో సుస్థిర అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఆ అభివృద్ధిలో పరిశ్రమలది కూడా కీలక పాత్ర. అందుకే చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహిస్తూ పెట్టుబడుల దిశగా పలు పరిశ్రమలను ఆహ్వానిస్తున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత విధానాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయి. వారిరువురి ఆధ్వర్యంలో ఎన్నో పరిశ్రమలు మన రాష్ట్రంలోకి వచ్చి, అటు అభివృద్ధికీ ఇటు ఉపాధి కల్పనకూ దోహదం చేస్తున్నాయి. అయితే, ఆ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను సమర్థంగా నిర్వహించడమన్నది సవాళ్లతో కూడుకున్న పని. ఆ వ్యర్థాలను ఇష్టానుసారంగా నదుల్లో వదిలేయడం, నేలపైన పారబోయడం వల్ల పర్యావరణానికి జరిగే హాని అంతా ఇంతా కాదు. ఆ దుష్ప్రభావాలను మనమే అనుభవించాల్సి ఉంటుంది. అందుకే పారిశ్రామిక వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఈఎంసీఎల్)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. పారిశ్రామిక, హానికర వ్యర్థాలను సేకరించి, సురక్షితంగా నిర్వహణ ప్లాంట్లకు తరలించేలా చూడటమే ఈ కార్పొరేషన్ ప్రాథమిక విధి. గత ఆర్థిక సంవత్సరంలో 6.32లక్షల టన్నుల ప్రమాదకర వ్యర్థాలను డంపింగ్ యార్డులు, రీసైక్లింగ్ యూనిట్లు, సిమెంట్ పరిశ్రమలకు కో-- ప్రాసెసింగ్ కోసం తరలించడం విశేషం. అదేవిధంగా 21.05 లక్షల కిలోలీటర్ల ద్రవ వ్యర్థాలను శుద్ధి కేంద్రాలకు పంపగా, 1.02 కోట్ల టన్నుల ఫ్లై యాష్‌ను ఇటుక తయారీ, సిమెంట్ పరిశ్రమల్లో వినియోగించేలా సమన్వయం చేసింది ఏపీఈఎంసీఎల్. అలాగే 43.61 లక్షల కిలోలీటర్ల శుద్ధి చేసిన వ్యర్థ జలాలను ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి సముద్రంలోకి వదిలింది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కావు... పర్యావరణ పరిరక్షణలో రాష్ట్రం తీసుకుంటున్న బాధ్యతాయుత చర్యలకు నిదర్శనం. గతంలో నియంత్రణ లేకుండా పారబోసిన పారిశ్రామిక వ్యర్థాలపై ఇప్పుడు డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు అమల్లోకి రావడం పెద్ద మార్పు. ఏపీఈఎంసీఎల్ అభివృద్ధి చేసిన ఏపీ ఆన్‌లైన్ వేస్ట్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ ద్వారా వ్యర్థాల సేకరణ నుంచి ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలించే వరకు ప్రతి దశను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. వ్యర్థాలను తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయడం ద్వారా అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్ట పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర విజన్--2047కు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తోంది ఏపీఈఎంసీఎల్. పర్యావరణ పరిరక్షణను అభివృద్ధితో సమన్వయం చేస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఏపీఈఎంసీఎల్ ఒక బలమైన వేదికగా నిలుస్తోంది. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించడమే అందుకు నిదర్శనం. అందుకే 'వేస్ట్ టు వెల్త్' భావనతో వ్యర్థాలను వనరులుగా మార్చే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది. వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నీటి వనరుల్లోకి వదిలేలా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన పటిష్ఠ ఏర్పాట్లలో కీలకమైంది మెరైన్ అవుట్ ఫాల్ ప్రక్రియ. అంటే పరిశ్రమల్లోని ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నదులు, సముద్రాల్లోకి వదిలేయడం. అందుకోసం ఏపీఈఎంసీఎల్ మెరైన్ అవుట్ ఫాల్ యాప్‌ను రూపొందించింది. ఫార్మా, ఇతర రసాయన వ్యర్థాలను విడుదల చేసే పరిశ్రమలు... వ్యర్థ జలాల నమూనాలను సేకరించడానికీ, వాటి ఫలితాలను తెలుసుకోవడానికీ, ఆ జలాలను నదులు, సముద్రాల్లో వదలడానికి ఈ యాప్ ద్వారానే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని సంప్రదిస్తాయి. ఎంతో పారదర్శంగా జరిగే ఈ ప్రక్రియకు కావాల్సిన సాంకేతికతను అందించి అటు పరిశ్రమలకూ, ఇటు పర్యావరణానికి ఏపీఈఎంసీఎల్ తన వంతు కృషి చేస్తోంది. అంతేకాదు, ఈ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కొన్ని పరిశ్రమలకు వ్యర్థ జలాలను శుద్ధి చేసే ప్లాంట్లు ఉన్నాయి. అలా లేని వాటికోసం ప్రైవేటుగా నిర్మించిన కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. అయినా ఏపీఈఎంసీఎల్ ఔత్సాహిక పరిశ్రమల కోసం సొంతంగా ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించే దిశగా ప్రణాళికలు వేసుకుంది. నిర్వహణ పరంగా పరిశ్రమలు కావచ్చు, కాలుష్య నిబంధనల మానిటరింగ్ విషయంలో ప్రభుత్వం కావచ్చు... ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, దాని ఫలితం ఎందరో సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడమే. అందుకు ఉదాహరణే గత పాలకుల




నిర్లక్ష్యం కారణంగా విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ ఘటన. దానివల్ల ఎందరో అమాయకులు బలయ్యారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని ఏపీఈఎంసీఎల్ నిరంతరం శ్రమిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ కార్పొరేషన్‌కు అండగా ఉంటూ పరిశ్రమలకు ఊతమిస్తున్నారు. కాబట్టే ఆయా పరిశ్రమల యజమానులు మెరుగ్గా తమదైన రంగంలో రాణించగలుగుతున్నారు. పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ... ఈ మూడు పరస్పర విరుద్ధాలు కావని, సమన్వయంతో ముందుకు తీసుకెళ్లవచ్చని చంద్రబాబు ప్రభుత్వం మరోసారి నిరూపిస్తోంది. పరిశ్రమలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణలో కఠిన ప్రమాణాలు అమలుచేయడం సమతుల అభివృద్ధికి సంకేతం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదీ. ప్రభుత్వం రూపొందిస్తున్న హరిత విధానాలకు ప్రజల భాగస్వామ్యం కూడా తోడైతేనే స్వచ్ఛమైన, సుస్థిరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుంది. సాంకేతికత, పారదర్శకత, పర్యావరణ బాధ్యత... ఈ మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఏపీఈఎంసీఎల్ రాష్ట్రానికి ఒక గ్రీన్ గ్రోత్ మోడల్‌గా నిలుస్తోంది.

# 'పిల్' ఎప్పటికీ అవసరమే!

ఇటీవల సుప్రీంకోర్టు ఒక రివ్యూ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దురుపయోగం అవుతున్నాయనీ, వాటికి స్వస్తిపలకాలనీ భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టును కోరగా, దానిపై ప్రతిస్పందించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరు-- ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్స్) ఇప్పుడు "ప్రైవేట్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు" గానూ, "పైసా ఇంటరెస్ట్ లిటిగేషన్లు" గానూ, "పొలిటికల్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు" గానూ మారాయని వ్యాఖ్యానించారు. సాధారణంగా ఏ వ్యక్తి అయినా కోర్టులో కేసు వేయాలంటే స్వయంగా తనే బాధితుడు/ బాధితురాలు అయ్యుండాలి. అంటే, తనకు వ్యక్తిగతంగా ఏదైనా చట్టపరమైన లేదా రాజ్యాంగపరమైన హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ఆ వ్యక్తి కేసు వేయవచ్చు. ఆ వ్యక్తి తరఫున మరెవరూ కేసు వేయటానికి వీల్లేదు. దీన్నే "లోకస్ స్టాండయి" అంటారు. అంటే ఏదైనా కేసు విచారించే ముందు, ఆ కేసులో పిటిషనర్ ఏ విధంగా బాధితుడో/ బాధితురాలో కోర్టులు తప్పనిసరిగా పరిశీలిస్తాయి. ఒకవేళ, పిటిషనర్‌కు ఆ కేసుతో వ్యక్తిగతంగా ఏ విధంగానూ సంబంధం లేకపోతే ఆ కేసును కొట్టివేస్తాయి. దీనికి భిన్నంగా వచ్చిందే ప్రజా ప్రయోజన వ్యాజ్యం. ఒక వ్యక్తికి గానీ, ఒక సమూహానికి గానీ హక్కుల భంగం జరిగినప్పటికీ వారు పేదరికం వల్ల కానీ, సామాజిక వెనుకబాటుతనం వల్ల గానీ న్యాయస్థానాలను ఆశ్రయించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు వారి హక్కులను కాపాడేందుకు ప్రజాహితం కోరే ఏ నాగరికుడైనా ముందుకు వచ్చి ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా న్యాయస్థానానికి రావచ్చును. ఇంకా ముందుకు వెళ్లి, పోస్టుకార్డు రాసినా దానిని పిటిషన్‌గా స్వీకరించి ఎన్నో కేసుల్లో న్యాయం జరిపారు. అప్పటి నుంచి సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఎంతోమంది ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేసి సమాజంలో మార్పు కోసం, చట్టాల్లో మార్పు కోసం శ్రమించారు. కపిల హింగోరాని అనే మహిళా న్యాయవాది ప్రజా ప్రయోజన వ్యాజ్యాలకు ఆద్యురాలు. ఆమె 1979లో మొదటిసారిగా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. ఆ కేసు ద్వారా ఎన్నో ఏళ్లుగా జైళ్లలో దయనీయమైన స్థితిలో మగ్గుతున్న స్త్రీ, బాల, వృద్ధులతో సహా వేల సంఖ్యలో "అండర్ ట్రయల్ ఖైదీ"లను విడుదల చేయించారు. ఆ విధంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు మొదలై దాదాపు యాభై ఏళ్లు కావస్తున్నది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.ఆర్.కృష్ణ అయ్యర్, జస్టిస్ పి.ఎన్.భగవతి చొరవతో "లోకస్ స్టాండయి" నియమాన్ని పక్కన పెట్టి న్యాయం వైపు నిలబడ్డారు. తరువాత మరెన్నో కేసుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను జస్టిస్ పి.ఎన్.భగవతి అనుమతించారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, అరుణ్ శౌరి తండ్రి, హరిదేవ్ శౌరి 'కామన్ కాస్' అనే సంస్థ ద్వారా ఎన్నో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టులో వేసి అవినీతి నిర్మూలనకు పాటుపడ్డారు. అట్లాగే, ఎమ్.సి.మెహతా అనే న్యాయవాది, పర్యావరణం, కాలుష్యంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా పోరాడి యమునా నది కాలుష్యం, తమిళనాడు శివకాశి టపాకాయల పరిశ్రమలో బాల కార్మికుల మరణాలు... ఇంకా మరెన్నో అంశాలను ప్రభుత్వం దృష్టికి వచ్చేలా చేశారు. అలాగే, సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కూడా ఎన్నో ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా సమాజ సేవ చేశారు. అధికారుల కార్ల మీద ఉపయోగించే ఎర్ర లైట్ నుంచి, పబ్లిక్ స్థలాల్లో మైకులు, సినిమా హాళ్లలో జాతీయ గీతం ఆలపించడం, దీపావళి




టపాకాయల నియంత్రణ, వాహనాల్లో ప్రయాణికులకు తప్పనిసరి సీట్ బెల్ట్, పారిశ్రామిక కాలుష్యం, వీధి కుక్కల బెడద, పనిచేసే ప్రదేశాలల్లో లైంగిక హింస, రహదారి ప్రమాదాలు... మొదలైన ఎన్నో అంశాలపై ప్రజా ప్రయోజన వ్యాజ్యాల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. అట్లాగే, 2జీ స్కామ్, బొగ్గు స్కామ్ కేసుల్లో కూడా లైసెన్సులను రద్దు చేసింది. ట్రిపుల్ తలాక్, స్వలింగ సంపర్కుల హక్కులు, కారుణ్య మరణం మొదలైన ఎన్నో బహుళ సాంఘిక ప్రయోజనాలున్న కేసులను ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా పరిష్కరించింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు లేకుంటే ఎన్నో విస్తృత ప్రజా ప్రయోజనాలు చేకూరేవి కాదు. అయితే, కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం లేదా కీర్తి కాంక్షతో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను దాఖలు చేస్తున్నమాట నిజం. అటువంటి విచారణార్హం కాని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు, హై కోర్టులు ఎలాగూ జరిమానాలు సైతం విధించి తిరస్కరిస్తున్నాయి. కాబట్టి, ఎవరో కొందరు దురుపయోగం చేస్తున్నారన్న కారణంతో, ఎన్నో రకాలుగా ఉపయోగపడే ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకోవడం సరికాదు.

# చీకట్లో ఓల్డ్ బోయిన్‌పల్లి

-చీకట్లో మగ్గుతున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కాలనీలు..
-వీధిలైట్ల కోసం ప్రజల మొర.. స్పందన కరువు..
-స్టాక్ లేదు అంటూ అధికారుల సమాధానం..
-వీధిలైట్లు వేయడానికి కూడా నిధులు లేవా.?
-ప్రజల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు..
-మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై తీవ్ర విమర్శలు..
-తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్..
-నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనకు హెచ్చరిక..






బోయిన్‌పల్లి, ( జూన్ – 5– హంస కలంవార్త ):
ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవు..రాష్ట్రంపై అప్పుల భారం ఎక్కువగా ఉంది..వచ్చిన ఆదాయంలో ఎక్కువ భాగం అప్పులు తీర్చడానికే సరిపోతోంది అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెప్పిన మాటలు ఇప్పుడు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ప్రజలకు గుర్తుకొస్తున్నాయి. ఎందుకంటే ప్రజలు నివసిస్తున్న కాలనీలు, బస్తీల్లో కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్ ప్రజల భద్రత కోసం వీధిలైట్ల ఏర్పాటు, నిర్వహణ బాధ్యత పూర్తిగా మున్సిపల్ కార్పొరేషన్‌దే. కానీ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో కరెంటు స్తంభాలు ఉన్నప్పటికీ వాటిపై వీధిలైట్లు లేకపోవడం ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. సాయంత్రం చీకటి పడిన తర్వాత అనేక వీధులు అంధకారంలో మునిగిపోతున్నాయి. మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో అత్యవసర పనుల కోసం వెళ్లాల్సి వచ్చినా చీకటి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కూడా స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు, స్ట్రీట్‌లైట్ సూపర్వైజర్లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆశించిన ఫలితం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. వీధిలైట్లు లేవు.. స్టాక్ లేదు.. మేం ఏం చేయగలం అనే సమాధానాలతో బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు చేతు లెత్తేయడం మరింత ఆగ్రహానికి కారణమవు తోంది. ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిజంగానే మున్సిపల్ కార్పొరేషన్ వద్ద వీధిలైట్లు లేవా.? ఉంటే అవి ఎక్కడికి వెళు న్నాయి.? ప్రజల భద్రత కంటే ఇతర అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా.? ప్రజల అవసరాలపై ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీధిలైట్లు అనేవి విలాసవంతమైన సౌకర్యం కాదు. అవి ప్రజల భద్రతకు సంబంధించిన ప్రాథమిక అవసరం. అలాంటి కనీస సౌకర్యం కూడా అందించలేని పరిస్థితి ఉంటే అది స్థానిక సంస్థల పనితీరుపై ప్రశ్నలు తలెత్తే అంశమేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇది ప్రభుత్వ సొమ్ము కాదు..ప్రజల సొమ్ము. ప్రజలు చెల్లించే పన్నులతోనే మున్సిపల్ వ్యవస్థ నడుస్తుంది. ప్రజల డబ్బుతో నడిచే వ్యవస్థలో ప్రజలకే వెలుగు దొరకకపోతే దానికంటే దురదృష్టకర పరిస్థితి మరొకటి ఉండదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలను పక్కనబెట్టి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రేపు ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చీకటి కారణంగా ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే బాధ్యత ఎవరిదనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో వీధిలైట్లు లేని ప్రాంతాలను గుర్తించి వెంటనే కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా సమస్యల పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరిస్తున్నారు.

# ఆపద్బాంధవుడిగా నిలిచిన పోలీసు అధికారి

-కష్టకాలంలో గొప్ప చేయూత..
-వెంటనే స్పందించిన పోలీసు అధికారి..
-శస్త్రచికిత్సకు అందిన సాయం..
-కుటుంబంలో నింపిన ఆశలు..






హైదరాబాద్, జూన్ 5 ( హంస కలంవార్త )
కష్టకాలంలో ఆదుకున్న వారి సేవలను జీవితాంతం మరువలేమని హరికథ కళాకారిణి వనజ కుమారి పేర్కొన్నారు. తన కుమారుడు పి. హరీష్ కుమార్ కుడి కాలు కీలు అరిగిపోవడంతో నడవలేని స్థితికి చేరుకున్నాడని, వైద్యులు కీలు మార్పిడి శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని సూచించారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ఉన్నప్పటికీ శస్త్రచికిత్సకు అదనంగా సుమారు రూ.80 వేల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొందని ఆమె వివరించారు. ఆ సమయంలో తమ పరిస్థితిని తెలుసుకున్న హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కిరణ్ కుమార్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. తన ఆధ్వర్యంలో పనిచేస్తున్న విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి, పి. హరీష్ కుమార్ చికిత్స కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారని వనజ కుమారి తెలిపారు. ఆర్థిక సహాయం సమయానికి అందడంతో శస్త్రచికిత్స నిర్వహించేందుకు ఎంతో ఊరటనిచ్చిందని ఆమె చెప్పారు. సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో ఏసీపీ కిరణ్ కుమార్ చూపుతున్న సేవా భావం అభినందనీయమని, విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ సభ్యుల సహకారం తమ కుటుంబానికి కొత్త ఆశను ఇచ్చిందని వనజ కుమారి పేర్కొన్నారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఏసీపీ కిరణ్ కుమార్, విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ సభ్యులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి చేయూతనందిస్తూ, మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని వనజ కుమారి ఆకాంక్షించారు..

# శేరిలింగంపల్లికి సీఎం శుభవార్త

-శేరిలింగంపల్లికి సీఎం వరాలు..
జూన్ 8న భారీ సభ..
-మియాపూర్‌లో సభ ఏర్పాట్లపై కాంగ్రెస్ నేతల ముమ్మర పరిశీలన..
-ఫ్యూచర్ సిటీ – రేడియల్ రోడ్లతో అభివృద్ధికి కొత్త దిశ..
-సీఎం సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు..



శేరిలింగంపల్లి, జూన్ 5 ( హంస కలం వార్త )
తెలంగాణను కేవలం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా కాకుండా ప్రపంచం దృష్టిని ఆకర్షించే రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మహానగరంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, రేడియల్ రోడ్లు, రహదారి విస్తరణ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమాల నేపథ్యంలో జూన్ 8న మియాపూర్ మెట్రో వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన వేదిక, ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ పరిశీలనలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెల్లా నర్సింహారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కుత్బులాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. మౌలిక వసతులు, పెట్టుబడుల ఆకర్షణ, విద్య, వైద్యం, పారిశ్రామికాభివృద్ధి, సాగునీరు, సంక్షేమ రంగాల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశను చూపనున్న ఈ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులు హాజరుకానున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. సభతో శేరిలింగంపల్లి అభివృద్ధి ప్రణాళికలకు కొత్త ఊపు లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు..

## బస్తీ బాట పట్టిన జగన్.. సమస్యలపై ఆరా



జగద్గిరిగుట్ట, జూన్ 5 ( హంస కలం వార్త )
ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ స్పష్టం చేశారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆయన బస్తీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలువల సమస్యలు, రహదారుల దుస్థితి, మురుగు నీటి పారుదల ఇబ్బందులు తదితర అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో డివిజన్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా భూగర్భ మురుగు కాలువలు, సిమెంట్ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. జగద్గిరి నగర్‌లో ఇంకా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల సురేష్, గణేష్, యాదగిరి, నరసింహారెడ్డి, సతీష్, ప్రభాకర్, పద్మనామం, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు..

## పిట్టల బస్తీకి పెద్ద వరం



ఫతేనగర్, జూన్ 5 ( హంస కలంవార్త )
ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్మ కమ్యూనిటీ భవనం తొలి అంతస్తు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు తుది దశకు చేరుకోవడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ, బస్తీ యువత అభ్యర్థన మేరకు భవనం దిగువ అంతస్తులో ఆధునిక సౌకర్యాలతో వ్యాయామశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకునేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా వ్యాయామశాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే తొలి అంతస్తును బస్తీ ప్రజలు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువుగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ భవనం, వ్యాయామశాల నిర్మాణంతో పిట్టల బస్తీకి కొత్త రూపు వస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌కు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, బస్వరాజ్, బబ్లూ, శోభన్ బాబు, చమన్ తదితరులు పాల్గొన్నారు..

## పచ్చదనమే భవిష్యత్తు..మొక్కలతో సందేశం

ఆల్విన్ కాలనీ, జూన్ 5 ( హంస కలం )



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన అమ్మ పేరు మీద ఒక చెట్టు పిలుపు మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని జలకన్య పార్కు వద్ద భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు శైలేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటిన శైలేష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు..

# మొక్కతో ప్రకృతికి మద్దతు



శేరిలింగంపల్లి, జూన్ 5 ( హంస కలం వార్త )

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు టప్పా రఘు, శైలేష్ ఈశ్వరోజు ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రావు, జిల్లా కార్యదర్శులు మణిభూషణ్, దుర్గాప్రసాద్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు, సీనియర్ నాయకులు కుమారాచారి, మాజీ బీజేవైఎం ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహాచారి, అంజి, విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు హరీష్ రెడ్డి, సంతోష్, రమేష్, నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పచ్చని, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో కార్యక్రమంలో పాల్గొన్న వారంతా పచ్చదన పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కల పెంపకం ద్వారా ప్రకృతికి మన వంతు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

# విలేకర్ల క్రికెట్ సమరానికి రంగం సిద్ధం

-సైబరాబాద్‌లో జట్ల ఫిక్చర్స్ ఖరారు..క్రీడా స్ఫూర్తికి కొత్త వేదిక..



సైబరాబాద్, జూన్ 5 ( హంస కలం వార్త

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్ల ఫిక్చర్స్ ఖరారు కార్యక్రమం గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మినీ హాల్‌లో ఉత్సాహభరితంగా జరిగింది. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమన్వయ సమావేశానికి వివిధ ముద్రిత, దృశ్య మాధ్యమాలకు చెందిన విలేకర్లు, జట్ల కెప్టెన్లు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పత్రికా విలేకర్లలో క్రీడా స్ఫూర్తి, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే పది జట్లకు సంబంధించిన డ్రా నిర్వహించి పోటీల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. నాకౌట్ పద్ధతిలో జరగనున్న పోటీలకు అవసరమైన బైలను కూడా నిర్ణయించారు. సమావేశంలో జట్ల కూర్పు, ఆటగాళ్ల జాబితాలు, జెర్సీలు, క్రీడా దుస్తుల కొలతలు, దుస్తుల రంగులు, మ్యాచ్‌ల సమయాలు, మైదాన ఏర్పాట్లు, అంపైర్ల నియామకం, పోటీల నిర్వహణ విధానం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా ప్రతినిధులు పలు సూచనలు అందించగా, వాటిని అధికారులు స్వాగతించారు. అదేవిధంగా మ్యాచ్‌ల కోసం ఉపయోగించే బంతులు, జట్ల దుస్తుల రంగులు, పోటీల నిర్వహణకు సంబంధించిన ఇతర సాంకేతిక అంశాలపై కూడా చర్చించి తుది నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ పోలీస్ కమిషనర్ సంజీవ్ మాట్లాడుతూ, మీడియా ప్రతినిధులు పోలీసు శాఖ మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు విలేకర్లలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే వేదికగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందని తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు అందరూ సమిష్టిగా. సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు..

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జూన్ 5 ( హంస కలం వార్త )

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు.

పర్యా వరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఉత్తర్వులతో భూముల మాయం

-భూకబ్జా ముఠా ఆటకట్టు..
-నకిలీ పత్రాల దందా వెలుగులోకి..
-పరారీలో ఉన్న సూత్రధారి అరెస్ట్..
-ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులు..

గండిపేట, జూన్ 5 ( హంస కలంవార్త )

గండిపేట మండలంలోని సర్వే నంబరు 18లో ఉన్న సుమారు 10 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, తప్పుడు రెవెన్యూ రికార్డులు, కల్పిత పత్రాలు సృష్టించిన వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. గండిపేట తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 23న నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటికే నిమ్మలకుటుంబ సభ్యులు, రాధాకృష్ణ, ప్రభీన్ కుమార్‌లను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. పోలీసుల దర్యాప్తులో బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ, నిమ్మల కుటుంబ సభ్యులు పరస్పరం కుట్ర పన్ని ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, తప్పుడు అధికారిక పత్రాలు, కల్పిత రికార్డులు సృష్టించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో బొల్లా బ్రహ్మనాయుడు సుమారు రూ.12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు దర్యాప్తులో తేలింది. నిమ్మల కుటుంబ సభ్యులకు రూ.4 కోట్లు, రాధాకృష్ణకు రూ.4 కోట్లు, ఇతర సంబంధిత వ్యక్తులకు మరో రూ.4 కోట్లు చెల్లించినట్లు గుర్తించారు. ఈ నిధులను నకిలీ పత్రాల తయారీ, భూమిపై అక్రమ హక్కులు సృష్టించేందుకు వినియోగించినట్లు అధికారులు నిర్ధారించారు. అరెస్టుకు ముందు బొల్లా బ్రహ్మనాయుడు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం అతని అభ్యర్థనను తిరస్కరించింది. అనంతరం నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు సంయుక్తంగా చేపట్టిన గాలింపులో పరారీలో ఉన్న బొల్లా బ్రహ్మనాయుడిని తమిళనాడులోని కాంచీపురం ప్రాంతంలో గుర్తించి



అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నకిలీ పత్రాల తయారీ, ప్రభుత్వ అధికారుల పేర్లు, సంతకాల దుర్వినియోగం, ఆర్థిక లావాదేవీలు, కుట్రలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రలపై దర్యాప్తు కొనసాగుతోంది..

# రూ.30 వేల కోట్ల భూమి కాపాడిన హైడ్రా

-రూ.30 వేల కోట్ల భూమికి హైడ్రా కంచె..
-200 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాల నుంచి సేఫ్..
-250 కోట్ల ఏళ్ల రాతిగుట్టలకు రక్షణ..
-పర్యావరణ దినోత్సవాన ప్రకృతికి హైడ్రా నీరాజనం..

గండిపేట, జూన్ 5 ( హంస కలంవార్త )





ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుప్పాలగూడ, ఖాజాగూడ సరిహద్దులో హైడ్రా చేపట్టిన భారీ చర్యలు సంచలనంగా మారాయి. దశాబ్దాలుగా కబ్జాల ముప్పులో ఉన్న సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దాదాపు రూ.30 వేల కోట్ల విలువైన ఆస్తిని హైడ్రా పరిరక్షించింది. అదే సమయంలో 250 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన రాతిగుట్టలు, పురాతన రాతి గుహలు, సహజ వనరులను కూడా కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు హైడ్రా పెద్దపీట వేసింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని పుప్పాలగూడ, ఖాజాగూడ ప్రాంతంలో ఉన్న చారిత్రక రాతిగుట్టలను రక్షించాలని దశాబ్దాలుగా సొసైటీ టు సేవ్ రాక్స్ ప్రతినిధులు ఉద్యమిస్తున్నారు. ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, 2019లో ప్రభుత్వ భూములు, రాతిగుట్టలను సంరక్షించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే హద్దుల నిర్ధారణ, ఫెన్సింగ్ పనులు ఆలస్యం కావడంతో కబ్జాలకు అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సొసైటీ టు సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి భూముల స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రభుత్వ ఆస్తిని రక్షించారు.

-రికార్డుల ప్రకారం భూముల వివరాలు..

సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, సర్వే నంబర్ 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మొత్తం 293.05 ఎకరాల్లో 263.05 ఎకరాలను గతంలో హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థకు కేటాయించారు. రెండు గ్రామాల మధ్య భూసరిహద్దుల వివాదంతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినవిగా అధికారులు గుర్తించడంతో సుమారు 200 ఎకరాల భూమి మాత్రమే ప్రభుత్వ అధీనంలో మిగిలింది. ఈ ప్రాంతంలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించినట్లు రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 200 ఎకరాల భూమిని హైడ్రా సంరక్షణలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

-పర్యావరణ ప్రేమికుల ప్రశంసలు..

చారిత్రక రాతిగుట్టలు, సహజసిద్ధ కొండలు, పురాతన గుహలు, పర్యావరణ సంపదను కాపాడినందుకు సొసైటీ టు సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రాను అభినందించారు. అలాగే పలు దేవాలయాలు ఉన్న ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు స్థానికులు, భక్తులు, పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుట్టల సమీపంలోని భగీరథమ్మ చెరువు పునరుద్ధరణ పనులు కూడా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎత్తైన కొండలు, సహజ అందాలు, భగీరథమ్మ చెరువు కలిసివస్తే భవిష్యత్తులో ఈ ప్రాంతం ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..

# తుపాకీ వదిలి.. న్యాయశాస్త్రం వైపు అడుగులు..
# లాసెట్‌లో మెరిసిన మాజీ మావోయిస్ట్ నేత దేవ్‌జీ

- 5 ఏళ్ల లా కోర్సులో 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని వెల్లడి
- 50 ఏళ్లు పైబడిన వయసులోనూ పట్టుదలతో చదివి అర్హత సాధించిన వైనం

జూన్ 5 ( హంస కలం వార్త )



ఒకప్పుడు దండకారణ్యంలో తుపాకీ పట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన చేతులు ఇప్పుడు న్యాయశాస్త్ర పుస్తకాలు పట్టనున్నాయి. మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, తన కొత్త జీవిత ప్రయాణంలో కీలక అడుగు వేశారు. తెలంగాణలో నిర్వహించిన లాసెట్ (లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ప్రవేశ పరీక్షలో ఆయన అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు కోసం రాసిన ఈ పరీక్షలో 57 మార్కులు సాధించి, 349వ ర్యాంకుతో అర్హత పొందారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పోలీసుల ఎదుట లొంగిపోయిన దేవ్‌జీ, జనజీవన స్రవంతిలో కలిసిన కొద్ది నెలల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. 1980-82 మధ్యకాలంలో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ (ఎంపీసీ) చదివిన ఆయనకు, అప్పట్లో తెలుగు సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించలేదు. న్యాయ విద్య చదవాలన్న సంకల్పంతో ఇటీవలే ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొంది మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. ఆ ఫలితాలు ఇంకా వెలువడక ముందే, లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనం. యాభై ఏళ్లు పైబడిన వయసులోనూ చదువుపై ఆసక్తితో ఈ విజయం సాధించిన దేవ్‌జీ, భవిష్యత్తులో లాయర్‌గా మారి పేద, నిరుపేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని చెబుతున్నారు.

-లాసెట్‌లో 73 శాతం ఉత్తీర్ణత

మరోవైపు గురువారం విడుదలైన లాసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మొత్తం 73 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ పరీక్షకు మొత్తం 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది హాజరయ్యారు. వీరిలో 39,673 మంది కన్వీనర్ కోటా సీట్లకు అర్హత పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం లా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ ఏడాది 60 ఏళ్లు పైబడిన వారిలో మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది, ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించడం గమనార్హం. అలాగే, అర్హత పొందిన వారిలో 7,252 మంది బీటెక్ పూర్తి చేసిన వారు ఉండటం న్యాయ విద్యపై పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తోంది.

# సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి గౌరవం

-'ఉత్తమ పర్యావరణ పనితీరు' పురస్కారం అందుకున్న సూర్యాపేట

-మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, కమిషనర్ హన్మంత రెడ్డి

జూన్ 5 ( హంస కలం వార్త )

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీకి మరో అరుదైన గౌరవం దక్కింది. వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాల అమలు, పర్యావరణ పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రదానం చేసే లి'ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం'లికు సూర్యాపేట మున్సిపాలిటీ ఎంపికైంది.శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దేవాదాయ, అటవీ శాఖ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.సూర్యాపేట పట్టణంలో వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ మరియు పునర్వినియోగం, పారిశుధ్య కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన వినూత్న చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం, పర్యావరణహిత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించడం సూర్యాపేట మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి మాట్లాడుతూ, సూర్యాపేట మున్సిపాలిటీకి లభించిన ఈ అవార్డు పట్టణ ప్రజలు, పారిశుధ్య కార్మికులు, అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేసి సూర్యాపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ, వ్యర్థాల నిర్వహణలో సూర్యాపేట అమలు చేస్తున్న వినూత్న విధానాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు రావడం సంతోషకరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.




ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున లభించిన ఈ గౌరవం సూర్యాపేట మున్సిపాలిటీకి మరింత ప్రతిష్టను తీసుకురాగా, రాష్ట్రంలో పర్యావరణహిత పట్టణాల జాబితాలో మరోసారి తన ప్రత్యేక స్థానాన్ని చాటుకునేలా చేసింది. ప్రజల సహకారం, అధికారుల కృషి, వినూత్న వ్యర్థాల నిర్వహణ విధానాల సమ్మేళనమే ఈ విజయానికి కారణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

-వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి

-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

జూన్ 5 ( హంస కలం వార్త )



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా వెల్గటూర్ మండలం పాశిగామ, స్తంభం పెల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, డీ.ఎస్.వో మనోజ్ కుమార్, డి.ఎం . జితేంద్ర ప్రసాద్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వట్టేం పంప్ హౌస్ మూడో లిఫ్ట్ ను సందర్శించిన సీఎం

జూన్ 5 ( హంస కలం వార్త )



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను రెండు రోజులపాటు పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామం వద్ద ఉన్న వట్టెం పంపు హౌస్ మూడో లిఫ్టును సందర్శించారు. ఎస్ జె ఆర్ పిఆర్ఎల్ఐఎస్ ( పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2020- 2023 సంవత్సరం నాటికి రూ 3300 కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు చేయగా, 2023వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ. 800 కోట్లను ఖర్చుచేసి ప్రాజెక్ట్ పనులను కొనసాగించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న మిగతా సివిల్ పనులను రూ.90 కోట్లతో వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇక్కడ మొత్తం 10 పంపులు ఉండగా 5 పంపులను ఫిట్ చేసి ట్రయల్ రన్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. వర్షాకాలంలో నీళ్లు రాగానే వెంకటాద్రి రిజర్వాయర్ కు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలిస్తామన్నారు. ఈ రిజర్వాయర్ సామర్థ్యం మొత్తం 16.74 టీఎంసీలు కాగా స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం ద్వారా విడతల వారీగా రిజర్వాయర్ ను నింపడం జరుగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మొత్తం 12 లక్షల ముప్పై వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అలాగే మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలకు తాగునీటికి, పరిశ్రమలకు కూడా నీళ్లు అందుతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జూన్ 5 ( హంస కలం వార్త )

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, శుక్రవారం 2025-26 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికానికి సంబంధించిన డిసిసి, డిఎల్ఆర్ సి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...బ్యాంకుల సహకారం వల్ల ప్రజల ఆర్థిక స్థితి గతులు మెరుగు పడతాయని, దీనికోసం కావలసిన సహకారం బ్యాంకులు అందించాలన్నారు .పేద ప్రజల ఉన్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకులతో ముడిపడి ఉన్న ఎన్నో రకాల పథకాలు అమలు పరుస్తున్నాయని,ఇవి క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ అందివ్వాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తత,పొదుపు, బ్యాంకింగ్ పై అవగాహన కలిగేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు,మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. అనంతరం 2026-27 వార్షిక రుణ ప్రణాళిక




నివేదికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,ఎస్ బి ఐ,టిజీబి రీజినల్ మేనేజర్లు రంజన్ కుమార్,నవీన్ కుమార్, ఆర్బీఐ లింక్డ్ బ్యాంకింగ్ ఆఫీసర్ రాములు,ఇతర అధికారులు,బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాలి



జూన్ 5 ( హంస కలం వార్త )

పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"పర్యావరణ వారోత్సవాలు, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులందరికీ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ కాలుష్యం కారణంగా నేడు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణ పరిస్థితుల్లో ప్రమాదకరమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు .పుట్టినరోజు నాడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వివరించారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కూడా పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని తెలిపారు. రైతులు పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అనేది తమ తమ ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు.ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ప్రతి ఏడాది అడవులు దగ్ధమవుతున్నాయని,దీని ద్వారా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. అడవులు కాలిపోకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. కళాజాత బృందాలు పర్యావరణం పరిరక్షణపై అవగాహన కలిగేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే,సీనియర్ సివిల్ జడ్జి రవీందర్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ఎఫ్డిఓ నాగిని బాను,ఇతర అధికారులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ రాజర్షిషా

-పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మన వంతు భాగస్వామ్యం అందించాలి ఎస్పీ అఖిల్ మహాజన్


జూన్ 5 ( హంస కలం వార్త )



మారుతున్న వాతావరణ పరిస్థితులు,గ్లోబల్ వార్మింగ్ సవాళ్లను ఎదుర్కోవడానికి అడవులను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం యాపల్‌గూడ బీట్‌లో అడవుల పునరుజ్జీవనం కోసం సరికొత్త హై డెన్సిటీ మిక్స్ డ్ ప్లాంటేషన్ విధానంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది.ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తీర్ణం పెంపుదలే ధ్యేయంగా ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతం అవగాహన కల్పిస్తూ సంరక్షిస్తుందని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు,గ్లోబల్ వార్మింగ్ సవాళ్లను ఎదుర్కోవడానికి అడవులను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం-ప్రగతికి ప్రణాళిక"అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో,వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షించడం అంతకంటే ముఖ్యమని,నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకునేలా అధికారులు,ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.పాస్టిక్ వినియోగాన్ని తగ్గించి తమ వంతు బాధ్యత గా మెలగని సూచించారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడకే ప్రమాదమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు.పోలీస్ శాఖ తరఫున జిల్లా వ్యాప్తంగా మొక్కల పెంపకానికి, అడవుల రక్షణకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే ఈ హరిత సంకల్పం విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్ నిరోష, డిఎస్పీ జీవన్ రెడ్డి,ఎఫ్డిఓ అరవింద్,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు. విద్యార్థులు,అటవీ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు

## శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో



శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు. శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. శ్రీలంక జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను తన జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. దీంతో ఆసియా అథ్లెట్లలో నీరజ్ చోప్రాను అతను వెనక్కి నెట్టేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆంద్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు.అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు. తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.

## వరల్డ్‌కప్ గెలిపించిన కెప్టెన్స్‌కి షాక్

### - బీసీసీఐ కొత్త ట్రెండ్‌కి శ్రీకారం చుడుతుందా?




ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన అనంతరం భారత క్రికెట్ అభిమానులు అంతర్జాతీయ సిరీస్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సమయంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు సంబంధించిన ఓ వార్త క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వరుస విజయాలతో భారత జట్టును అగ్రస్థానంలో నిలబెట్టిన సూర్యను టీ20 కెప్టెన్సీ నుంచి తప్పించే దిశగా బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. అతని నాయకత్వంలో భారత్ వరుసగా ఎనిమిది ద్వైపాక్షిక సిరీస్‌లను కైవసం చేసుకుంది. అంతేకాదు 2025 ఆసియా కప్‌తో పాటు 2026 టీ20 వరల్డ్‌కప్‌ను కూడా గెలుచుకుని ప్రపంచ క్రికెట్‌లో తన నాయకత్వ ప్రతిభను చాటుకున్నాడు. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను అందించిన కెప్టెన్‌ను కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే మార్చాలనే ఆలోచన అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఐసీసీ ట్రోఫీ గెలిచిన తర్వాత కూడా కెప్టెన్సీ కోల్పోయిన భారత కెప్టెన్ల జాబితాలో రోహిత్ శర్మ పేరు ముందుంటుంది. విరాట్ కోహ్లీ తర్వాత 2021లో వన్డే జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రోహిత్, భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. అతని నాయకత్వంలో భారత్ ఆసియా కప్‌లు గెలవడమే కాకుండా 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరింది. అనంతరం ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుని జట్టును మరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన అనంతరం భారత క్రికెట్ అభిమానులు అంతర్జాతీయ సిరీస్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సమయంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు సంబంధించిన ఓ వార్త క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వరుస విజయాలతో భారత జట్టును అగ్రస్థానంలో నిలబెట్టిన సూర్యను టీ20 కెప్టెన్సీ నుంచి తప్పించే దిశగా బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వన్డే కెప్టెన్‌గా రోహిత్ అద్భుతమైన విజయశాతం నమోదు చేసినప్పటికీ, భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో పెట్టుకుని సెలక్టర్లు నాయకత్వ బాధ్యతలను యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. 2027 వరల్డ్‌కప్‌ను లక్ష్యంగా పెట్టుకుని తీసుకున్న నిర్ణయమిదేనని అప్పట్లో సెలక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ విషయంలోనూ సెలక్టర్లు ఇదే తరహా ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. జట్టు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యువ నాయకత్వాన్ని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో బీసీసీఐ ముందడుగు వేస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో అద్భుత కెప్టెన్సీ నైపుణ్యాన్ని ప్రదర్శించిన శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టు నాయకుడిగా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. పంజాబ్ కింగ్స్‌కు విజయాలను అందించి తన నాయకత్వ సామర్థ్యాన్ని అందులో భాగంగా ఐపీఎల్‌లో అద్భుత కెప్టెన్సీ నైపుణ్యాన్ని ప్రదర్శించిన శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టు నాయకుడిగా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. పంజాబ్ కింగ్స్‌కు విజయాలను అందించి తన నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించుకున్న శ్రేయస్ అయ్యర్ ఇప్పుడు టీమిండియా టీ20 కెప్టెన్సీ రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుని జట్టును మరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన అనంతరం భారత క్రికెట్ అభిమానులు అంతర్జాతీయ సిరీస్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సమయంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు సంబంధించిన ఓ వార్త క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వరుస విజయాలతో భారత జట్టును అగ్రస్థానంలో నిలబెట్టిన సూర్యను టీ20 కెప్టెన్సీ నుంచి తప్పించే దిశగా బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వన్డే కెప్టెన్‌గా రోహిత్ అద్భుతమైన విజయశాతం నమోదు చేసినప్పటికీ, భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో పెట్టుకుని సెలక్టర్లు నాయకత్వ బాధ్యతలను యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. అయితే ఈ వార్తలపై బీసీసీఐ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. రోహిత్ శర్మ తర్వాత ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ విషయంలోనూ అదే ఫార్ములా అమలు చేస్తే, టీమిండియా భవిష్యత్తుపై దాని ప్రభావం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# బిజినెస్

## భారత జీడీపీ వృద్ధి రేటు 7.7 శాతం

### -202526 ఆర్థిక సంవత్సర డాటా వెల్లడించిన కేంద్రం




202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత దేశం 7.7 శాతం జీడీపీ వృద్ధి రేటు సాధించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం వెల్లడించింది. గత ఏడాది వృద్ధి రేటు 7.1 శాతంకాగా, ఈ ఏడాది అంతకుమించి వృద్ధి రేటు సాధించింది. ఒకపక్క అంతర్జాతీయ సంక్షోభం, యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ దేశం భారీగా జీడీపీ వృద్ధిరేటు సాధించిందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందులోనూ గత జనవరి నుంచి మార్చి వరకు త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చేదే. ఈ ఏడాది అరుదైన ఫలితాలు సాధించడంలో తయారీ, సేవలు, వాణిజ్య రంగాలతోపాటు, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలకంగా మారాయి. ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత దేశం శాతం జీడీపీ వృద్ధి రేటు సాధించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం వెల్లడించింది. గత ఏడాది వృద్ధి రేటు శాతంకాగా, ఈ ఏడాది అంతకుమించి వృద్ధి రేటు సాధించింది. 202223 నాటి స్థిర ధరల అంచనా ప్రకారం ఈ ఏడాది జీడీపీ 323.12 లక్షల కోట్లకు చేరుకుంది. అంతకుముందు సంవత్సరం.. అంటే 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 299.89 లక్షల కోట్లుగా ఉంది. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే సాధారణ జీడీపీ రేటు 8.9 శాతానికి పెరిగింది. అంటే దీని విలువ గత ఏడాది 318.07 లక్షల కోట్ల నుంచి ఈ ఏడాది 346.36 లక్షల కోట్లకు చేరింది. జీడీపీ అంటే దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల మొత్తం విలువ.

## స్టాక్ మార్కెట్ల చరిత్రలో మరో భారీ స్కాం



బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన బడా కంపెనీల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఈ సంస్థలో ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆర్థిక అవకతవకలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా, సెబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈ స్కామ్.. నిజమేనని తేలితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో చోటుచేసుకున్న భారీ మోసాల్లో ఇది కూడా ఒకటి అవుతుంది. ఇదీ సంగతి..2024 మార్చిలో సెబీకి ఓ వాటాదారుడి నుంచి ఫిర్యాదు అందింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ నుంచి గత కొన్నేండ్లుగా తప్పుడు ఆదాయ ప్రకటనలు వస్తున్నాయన్నది దాని సారాంశం. ఈ క్రమంలోనే సెబీ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లను నిర్వహించింది. ఇందులో భాగంగానే బుధవారం ఇందుకు సంబంధించి 109 పేజీల మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది. అందులో 2020-21 నుంచి 2024-25 మధ్య సంస్థ ప్రకటించిన ఆర్థిక వివరాలకు, వాస్తవ గణాంకాలకు భారీగా తేడాలున్నట్టు పేర్కొన్నది. కంపెనీ చూపిన ఏకీకృత ఆదాయాల్లో 97-99 శాతం విదేశాల నుంచే వచ్చినట్టున్నది. ఈ నేపథ్యంలోనే స్విట్జర్లాండ్‌లోని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అనుబంధ సంస్థ వాల్కంబీ పేరును ప్రస్తావించింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ 15 లక్షల కోట్ల మోసం! బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. అయితే ఆడిటర్లు ఈ సంస్థ ఆదాయం రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చెప్పినట్టుగా లేదని గుర్తించారని సెబీ స్పష్టం చేసింది. ఇక 2020-21, 2024-25 మధ్య రూ.15.18 లక్షల కోట్ల ఏకీకృత ఆదాయాన్ని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో రూ.15,15,385 కోట్లు (99.8 శాతం) వాల్కంబీ వంటి విదేశీ అనుబంధ సంస్థల నుంచే పొందినట్టు పేర్కొన్నది. కానీ సెబీ దర్యాప్తులో అది అవాస్తవం అని తేలింది. ఇదిలావుంటే రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్, ఎండీ రాజేశ్ మెహెతా.. సెబీ రిజిస్టర్డ్ బ్రోకరైన అఫ్లూయెన్స్ షేర్స్ అండ్ స్టాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిపిన లావాదేవీలూ ఉత్తవేనని తెలుస్తున్నది. అఫ్లూయెన్స్ ద్వారా మెహెతా.. రూ.11,487 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను అమ్మారని, అలాగే రూ.11,488 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను కొన్నారని చూపించారు. అయితే ఈ క్రయవిక్రయాలను అఫ్లూయెన్స్ ఖండించింది. సెబీ దర్యాప్తు అధికారులకు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అసలు తమ కస్టమరే కాదని అఫ్లూయెన్స్ తెలిపింది. కాగా, ఈ దర్యాప్తులో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తమకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని సెబీ అంటున్నది. కస్టమర్ల పూర్తి రికార్డులు, వ్యాపారుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక స్టేట్‌మెంట్ల వంటి కీలక డాక్యుమెంట్లను ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపు సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలకు మెహెతాను అనుమతించవద్దని సెబీ ఆదేశించింది. అలాగే తమ దర్యాప్తునకు సహకరించాలని, కోరిన పత్రాలను అందజేయాలని కూడా సూచించింది. కంపెనీ షేర్లు ఢమాల్ రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కుంభకోణం ఆరోపణలతో గురువారం ట్రేడింగ్‌లో ఆ సంస్థ షేర్లు భారీగా నష్టపోయాయి. మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాలకు దిగడంతో ఏకంగా 5 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈల్లో 4.99 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్‌ఈలో రూ.104.65 వద్ద, ఎన్‌ఎస్‌ఈలో రూ.103.92 వద్ద ముగిశాయి. దీంతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.162.38 కోట్లు ఆవిరైపోయి రూ.3,089.90 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఈ దెబ్బకు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, దేశీయ అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్‌ఐసీ షేర్లూ పడిపోయాయి. ఈ ఏడాది మార్చినాటికి రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఎల్‌ఐసీ వాటా 10.80 శాతంగా ఉన్నది. నిజానికి మూడేండ్ల క్రిందటి నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో వాటాలను తగ్గించుకుంటూపోతున్నారు. 2023 మార్చిలో 17.60 శాతంగా ఉంటే, 2026 మార్చిలో 14.26 శాతానికి వాటాలు తగ్గాయి. కానీ ఎల్‌ఐసీ మాత్రం అలాగే ఉంచుతూ వస్తున్నది. నష్టాలు వాటిల్లుతున్నా ఉపసంహరణలకు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో కంపెనీలో ఎల్‌ఐసీ వాటా విలువ రూ.637 కోట్లుగా ఉంటే.. ఇప్పుడది దాదాపు రూ.347 కోట్లే మరి. ఈ క్రమంలోనే గురువారం కంపెనీ షేర్ వాల్యూ ఎన్‌ఎస్‌ఈలో 0.84 శాతం తగ్గి రూ.399.50 వద్ద నిలిచింది. బీఎస్‌ఈలో 0.97 శాతం నష్టంతో రూ.398. 50గా ఉన్నది. ఎవరీ రాజేశ్ మెహెతా.. ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రాజేశ్ మెహెతా 1964, జూన్ 20న బెంగళూరులో జన్మించారు. చిన్నతనం నుంచే తండ్రి నగల వ్యాపారంపై ఆసక్తి పెంచుకున్న మెహెతా.. పెద్దయ్యాక ఆ దిశగానే అడుగులు వేశారు. సోదరుడు ప్రశాంత్‌తో కలిసి రూ.1,200 రుణంతో ఓ వెండి నగల సంస్థను ప్రారంభించారు. తొలుత దక్షిణ భారతంలో విస్తరించి, ఆ తర్వాత గుజరాత్, ముంబై వంటి మార్కెట్లలోకీ ప్రవేశించారు. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనర్లుగా, ఆభరణాల ఎగుమతిదారులుగా ఎదిగారు. ఇక 1995లో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించింది. రూ.100 కోట్లకుపైగా నిధులను సమీకరించి.. రిఫైనింగ్, తయారీ, రిటైలింగ్ రంగాల్లో సంస్థ బలపడింది.

# రెండో రోజే ఆన్‌లైన్‌లో దుమ్మురేపుతున్న పెద్ది




ఆన్‌లైన్‌లో హెచ్‌డీ ప్రింట్ ప్రత్యక్ష్యం కావడంతో షాక్  గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన భారీ పాన్-ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయంతో దూసుకుపోతోంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుండగా, విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లను నమోదు చేసి కొత్త రికార్డులకు శ్రీకారం చుట్టింది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. అలాగే శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి రోజే రూ.135.36 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇది రామ్ చరణ్ సోలో హీరోగా నటించిన చిత్రాల్లోనే అత్యంత భారీ ఓపెనింగ్‌గా నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. సినిమాకు విడుదలకు ముందే భారీ హైప్ ఉండగా, అడ్వాన్స్ బుకింగ్స్ నుంచే అద్భుతమైన స్పందన కనిపించింది. అదే ఊపు విడుదల రోజున కూడా కొనసాగడంతో పలు ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిచ్చాయి. ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ 'బాక్సాఫీస్ ఛాంపియన్'గా చిత్రాన్ని అభివర్ణించింది. చాలా కాలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో భారీ విజయంగా నిలిచిన ఈ చిత్రంతో మెగా అభిమానులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. పలు థియేటర్ల వద్ద అభిమానులు కేక్ కటింగ్‌లు, డ్యాన్స్‌లు, బాణాసంచా కాలుస్తూ విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యంలో రామ్ చరణ్ పోషించిన పాత్రకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అయితే బాక్సాఫీస్ వద్ద విజయపథంలో దూసుకుపోతున్న 'పెద్ది' చిత్రబృందానికి ఊహించని షాక్ తగిలింది. సినిమా విడుదలైన రెండో రోజే కొన్ని పైరసీ వెబ్‌సైట్లలో హైక్వాలిటీ ప్రింట్ రూపంలో సినిమా లీక్ అయినట్లు సమాచారం. ఈ కాపీలు సోషల్ మీడియా, పలు అనధికారిక ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వేగంగా వ్యాపిస్తున్నాయని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.  గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన కేక్ కటింగ్‌లు, డ్యాన్స్‌లు, బాణాసంచా కాలుస్తూ విజయోత్సవాలు భారీ పాన్-ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయంతో దూసుకుపోతోంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుండగా, విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లను నమోదు చేసి కొత్త రికార్డులకు శ్రీకారం చుట్టింది.థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ భారీ విజువల్ స్పెక్టాకిల్‌కు పైరసీ రూపంలో ఎదురుదెబ్బ తగలడం చిత్రబృందాన్ని కలవరపెడుతోంది. ముఖ్యంగా వీకెండ్ కలెక్షన్లపై ఈ లీక్ ప్రభావం చూపే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. పైరసీ లింకులను వెంటనే తొలగించాలని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభిమానులు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. సైబర్ క్రైమ్ విభాగం, డిజిటల్ మానిటరింగ్ టీమ్‌లు వెంటనే జోక్యం చేసుకుని అక్రమంగా సినిమా ప్రసారం చేస్తున్న వెబ్‌సైట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 'వంద దేవుళ్ళు'-త్వరలోనే రాబోతున్నారు




విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని ఈనెల 19న విడుదల చేయబోతున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్. బి. దర్శన్ కిర్లోష్ కెమెరా మెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేశారు. హరిష్ యువరాజ్ ఎడిటర్‌గా, భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా వర్క్ చేశారు.

# ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!



'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది.'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది.'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది.'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.  ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'కరుప్పు' విజయంపై కొత్త వివాదం -సూర్య ఫ్యాన్స్ ఆగ్రహం!



తమిళ సినీ పరిశ్రమలో ఒక హీరో వద్దకు వెళ్లిన కథ మరో హీరో చేతిలో బ్లాక్‌బస్టర్‌గా మారడం కొత్త విషయం కాదు. అయితే తాజాగా భారీ విజయాన్ని అందుకున్న 'కరుప్పు' సినిమా చుట్టూ ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ మొదలైంది. సినిమా విజయంపై కాకుండా, ఈ కథను మొదట ఎవరికి వినిపించారు? చివరకు ఎలా సూర్య చేతికి వచ్చింది? అనే అంశాలే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ చర్చకు కారణం దర్శకుడు ఆర్జే బాలాజీ చేసిన వ్యాఖ్యలే. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, 'కరుప్పు' కథను మొదట తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు విజయ్‌కు వినిపించానని వెల్లడించారు. రాజకీయాల్లోకి వెళ్లే ముందు విజయ్ చేసే చివరి సినిమాగా ఈ కథ బాగుంటుందని భావించి ఆయనకు కథ చెప్పినట్లు బాలాజీ పేర్కొన్నారు. ఇక్కడివరకు పెద్దగా చర్చ జరగకపోయినా, తర్వాత సినిమా ఎడిటర్ కలైవనన్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఒకవేళ ఈ సినిమాను విజయ్ చేసి ఉంటే అది మరింత పెద్ద స్థాయిలో ఉండేదని, విజయవంతమయ్యేదని ఆయన వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. దీంతో సూర్య అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్న 'కరుప్పు' విజయంలో సూర్య నటన కీలక పాత్ర పోషించిందని అభిమానులు గుర్తు చేస్తున్నారు. సినిమా విజయం సాధించిన తర్వాత కూడా హీరో ప్రదర్శనను పక్కనపెట్టి, మరో హీరోతో పోల్చడం సరైన పద్ధతి కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో సూర్య ప్రదర్శించిన భావోద్వేగ నటన, డ్యాన్స్, పాత్రలో చూపించిన తీవ్రత సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అభిమానులు చెబుతున్నారు.  విజయ్‌తో పోలికలు తీస్త సూర్య ఫ్యాన్స్ ఆగ్రహం!  తమిళ సినీ పరిశ్రమలో ఒక హీరో వద్దకు వెళ్లిన కథ మరో హీరో చేతిలో బ్లాక్‌బస్టర్‌గా మారడం కొత్త విషయం కాదు. అయితే తాజాగా భారీ విజయాన్ని అందుకున్న 'కరుప్పు' సినిమా చుట్టూ ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ మొదలైంది. సినిమా విజయంపై కాకుండా, ఈ కథను మొదట ఎవరికి వినిపించారు? చివరకు ఎలా సూర్య చేతికి వచ్చింది? అనే అంశాలే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. అలాంటి పాత్రను ఎవరు చేసినా అదే స్థాయిలో ప్రభావం చూపించగలరని చెప్పడం సులభం కాదని వారు వాదిస్తున్నారు.ఎడిటర్ వ్యాఖ్యల తర్వాత సోషల్ మీడియాలో రెండు వర్గాల మధ్య చర్చ మొదలైంది. కొందరు సినిమా కథ బలంగా ఉండటం వల్లే విజయం సాధించిందని చెబుతుండగా, మరికొందరు సూర్య నటన లేకుండా ఆ ప్రభావం సాధ్యం కాదని అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయానికి కథ, దర్శకత్వం ఎంత ముఖ్యమో, హీరో నటన కూడా అంతే ముఖ్యమని అభిమానులు పేర్కొంటున్నారు. ఈ వివాదం నడుమ సూర్య నేరుగా ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే ఆయన సోషల్ మీడియాలో చేసిన ఒక సాధారణ పోస్ట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. "ప్రేమతో ఉండండి" అనే సందేశంతో చేసిన ట్వీట్‌ను చాలా మంది ఈ వివాదానికి పరోక్ష సమాధానంగా భావించారు. దీంతో సోషల్ మీడియాలో కొనసాగుతున్న చర్చ కొంతవరకు చల్లారినట్లు కనిపించింది. వివాదం మరింత ముదరకముందే ఎడిటర్ కలైవనన్ కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. తాను చెప్పిన మాటలు వేరే విధంగా అర్థం చేసుకున్నారని, తన ఉద్దేశం సూర్య నటనను తక్కువ చేయడం కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి విషయాల్లో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానని కూడా ఆయన పేర్కొన్నట్లు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో మరో ఆసక్తికర అంశం ఆర్జే బాలాజీ, సూర్య మధ్య ఉన్న అనుబంధం. గతంలో పలుమార్లు బాలాజీ, సూర్య తన జీవితంలో ఎంతో కీలక వ్యక్తి అని, తనకు అండగా నిలిచిన వ్యక్తుల్లో ఒకరని పేర్కొన్నారు. అలాంటి దర్శకుడి సినిమా చుట్టూ ఇప్పుడు హీరోల పోలికలతో వివాదం రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నిర్మాతగా మారిన నాగచైతన్య

## - నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'



అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI  EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449